# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన</u>.** **తేదీ.<u>17.09.2025.</u>**

**<u>ప్రపంచ సృష్టిలో మొట్టమొదటి వాస్తు శిల్పి, బ్రహ్మదేవుని మానసపుత్రుడు శ్రీ విశ్వకర్మ గారి జయంతి సందర్భముగా ఘనంగా నివాళులు అర్పించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు</u>.**

ఈ రోజు ప్రపంచ సృష్టిలో మొట్టమొదటి వాస్తు శిల్పి, బ్రహ్మదేవుని మానసపుత్రుడు శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది.

**ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...**

ప్రపంచ సృష్టి సందర్భంలో వాస్తు శిల్పానికి ఆద్యుడు, బ్రహ్మదేవుని మానసపుత్రుడిగా పరిగణించబడే శ్రీ విశ్వకర్మ భగవానుడు శిల్పకళ, వాస్తుకళ, యాంత్రిక విజ్ఞానానికి మూలాధారంగా నిలిచారని, వేదాల్లోనూ, పురాణాల్లోనూ ఆయన్ని "దివ్య వాస్తుశిల్పి"గా, "దేవ శిల్పి"గా స్మరించేవారని, విశ్వకర్మ జయంతి ప్రతి ఒక్కరికీ కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా, కష్టపడి పని చేసే వారికి స్ఫూర్తినిచ్చే రోజు అని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి శక్తి, సృష్టిశీలత, క్రమశిక్షణ మనందరికీ ఆదర్శం కావాలని అభిప్రాయపడ్డారు.

పోలీసు విధుల్లోనూ శ్రమ, నైపుణ్యం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. ‘‘మన దేశం పురోగతికి కష్టపడే కార్మికులు, శిల్పులు ఎంత ముఖ్యమో, సమాజంలో శాంతి భద్రతలకు పోలీసుల శ్రమ అంతే కీలకం’’ అని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితోపాటు, ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

* * *